

‘ బుద్ధ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థలం ఇవ్వాలి ’

నవతెలంగాణ- హన్వాద

మండల కేంద్రంలో బుద్ధ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థలం ఇవ్వాలని బుద్ధహారమ నిర్మాణ కమిటీ జిల్లా అధ్యక్షులు ఫతేపురం బాలకృష్ణయ్య వెంకటయ్య సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా ఆ సంఘ కార్యక్రమాలు అమలు చేయుటకు స్థలము ఇచ్చినట్లయితే మంచి భవనాన్ని ఏర్పాటు చేయుటకు అవకాశం ఉంటుందన్నారు. అంతేగాక బుద్ధుని యొక్క ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఆయన చూపిన మార్గంలో నడిచేందుకు ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ పొద్దున్నే మార్గంలో నడిచినట్లైతే మంచి మార్గంలో జీవితాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములు, రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 24 జనవరి 2023

మైనార్టీ బాలికల గురుకులలలో దరఖాస్తుల ఆహ్వానం

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ గ్రూపులకు మరియు ఐదవ తరగతి లో చదువుకునేందుకు వచ్చే విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కొల్లాపూర్ మైనార్టీ ప్రిన్సిపల్ జి నిరూప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో మైనార్టీ 60 బీసీకి 10 ఎస్సీ ఎస్టీకి 8 ఓసీకి రెండు మొత్తం 80 ఖాళీలు .ఐదవ తరగతిలో మైనార్టీకి 30 బిసి 5 ఎస్సీ ఎస్టీకి నాలుగు ఓసికి ఒకటి మొత్తం 40 ఖాళీలు బాలికలకు ఉంటాయని అన్నారు.ఈ నెల 31వ తేదీలోగా అర్హులైన వారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మిగతా వివరాలకు సెల్ నెంబర్ 7 9505 7922 సంప్రదించాలని వారు ప్రకటనలో కోరారు

నిన్న తిరుమల...నేడు వెంకటాద్రి.. రేపు...!

- జడ్చర్లలో రెచ్చిపోతున్న రియల్ మాయగాళ్ళు
- పాలకుల లేక యమపశకుల..!
- పేదల భూములపై అధికార పార్టీ నాయకుల కబ్జా



జడ్చర్ల పట్టణంలో జిల్లా కేంద్రం రహదారిలో ఉన్న తిరుమల వెంచరును గత ఏడాది అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జా చేసిన విషయం మర్చిపోకముందే మండల పరిధిలోని మాచారం జడ్చర్ల సరిహద్దుల్లో గల వెంకటాద్రి వెంచరును వ్యవసాయ పొలంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న సంఘటన పట్టణంలో ప్రకంపనలు సృష్టిస్తుంది.నిత్యం అభివృద్ధి చెందుతున్న జడ్చర్ల మండలంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటుండడంతో రియల్ వ్యాపారుల కన్ను పాలకుల కన్ను ఈ భూములపై పడింది.

నవ తెలంగాణ- జడ్చర్ల

మాచారం సరిహద్దులో కొందరు వ్యాపారులు సర్వే నెంబర్ 41, 42, 43, 44 లలో దాదాపు 40 ఎకరాలు వెంకటాద్రి నగర్ పేరుతో ఏ,బీసీ అనే మూడు బ్లాకులుగా ఏర్పాటు చేసి డిఎల్పీఓ అనుమతులతో 1993 వెంచర్ ఏర్పాటు చేశారు. అప్పట్లో తక్కువ ధరలలో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు ఇళ్ళు కట్టుకోవడానికి అనువుగా లేకపోవడంతో పిల్లల అవసరాలకు ఉపయోగపడతాయని వదిలేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ధరణి రావడంతో



కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా వ్యవసాయ భూమిగానే చూపించడంతో కొందరు అక్రమార్కులకు కోట్లు కురిపించే కల్పవృక్షంగా మారింది. అధికార బలమో లేక ఎమ్మెల్యే అండనో తెలియదు దాదాపు 14 ఎకరాలను రెవెన్యూ అధికారుల చేతివటంతో ప్లాట్లు ఉన్న భూమిని తిరిగి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సదరు భూమి ని కొన్నవారిలో అధికార పార్టీకి చెందిన ఒక సర్పంచు తమ్ముడు ఉండడంతో పాటు కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు ఉండడంతో శనివారం, ఆదివారం వెంకటాద్రి వెంచర్ లోని సి బ్లాక్ ను డోజర్ తో దున్నుతుండగా కొందరు ప్లాట్ల యజమానులు అక్కడికి వెళ్లి చూసి కాంగ్గు తిన్నారు.వెంటనే సోషల్ మీడియాలో ప్రజలకు సమాచారం ఇవ్వడంతో అందరూ బాధితులు అక్కడికి చేరుకొని పనులు అడ్డుకోవడంతో పాటు జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన ఒక ముఖ్య నాయకుడి ఇంటి ముందు ధర్నా కు దిగారు.దాంతో ఆయన నాకు సంబంధం లేదని ఎవరు చేశారో తెలియదు అని చెప్పడంతో అక్కడి నుంచి పోలీస్ స్టేషన్ కి వెళ్లి పిర్యాదు చేశారు.



పాలకుల లేక యమపశాల..!

అక్రమార్కుల భారీ నుంచి ప్రజలను కాపాడుతారని ఎంతో నమ్మకంతోటి ఓటేసి గెలిపించిన నాయకులు తమ పాలిట జిమపాషాలై కూర్చున్నారని తిరుమల వెంకటాద్రి వెంచర్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో మండలంలో విచ్చలవిడిగా కబ్జాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులే ముందు నీ కథలను అడుగుతున్న స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాధితులతో ఫోన్లో మాట్లాడడమే తప్ప బహిరంగంగా ఎందుకు స్పందించడం లేదని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పైసా పైసా కూడా పెట్టుకుని ప్లాట్లుకున్న పేద ప్రజలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అండగా నిలబడి న్యాయం చేయాలని వెంటనే వెంకటాద్రి వెంచర్ల పొలాలను రిజిస్ట్రేషన్ లను రద్దు చేయించి అక్రమార్కులకు తగిన బుద్ధి చెప్పాలని వారు కోరుకుంటున్నారు.

ధరణిలో ఉన్నది మేం చేశాం

కొందరు వ్యక్తులు జడ్చర్ల మాచారం శివారులోని సర్వే నెంబర్ 41 42 43 లలో వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయాల్సిందిగా స్లాట్ బుక్ చేసుకుని రావడంతో మేము రిజిస్ట్రేషన్ చేశాం. అందులో గతంలో ప్లాట్లు ఉన్నట్లు మాకు తెలియకపోవడంతో ఇలా జరిగింది. సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతాం.

తహశీల్దార్ లక్ష్మీనారాయణ

వనపర్తి, గద్వాలలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

- రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి అధ్యక్షుడు తన్నీరు శ్రీరంగారావు

నవతెలంగాణ- పెబ్బేరు



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.50వేల కోట్లు చెల్లించిందని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి అధ్యక్షుడు తన్నీరు శ్రీరంగారావు అన్నారు. సోమవారం పెబ్బేరు పట్టణ శివారులోని వల్లపురెడ్డి రాంరెడ్డి ఫంక్షన్ హాల్లో విద్యుత్ సమస్యల వినతులపై వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లా వినియోగ దారులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినియోగదారులు తప్పకుండా తమ హక్కుల గురించి, వాటి బాధ్యతల అవగాహన కలగి ఉండాలన్నారు. హక్కులపై అవగాహన కల్పించేందుకే తెలుగు బాషలో రైతులకు అర్థమయ్యే విధంగా బుక్ లెట్ ఇచ్చామన్నారు. ట్రాన్సారమ్స్ చెడిపోతే అధికారులకు ఫిర్యాదు చేస్తే 48 గంటల్లో అధికారులు తమ వాహనంలో తీసుకెళ్లి రిపేర్ చేయించి వారే స్వయంగా తీసుకువచ్చి బిగించి వినియోగదారుడి సమస్యను పరిష్కరించాలి. వారి వెహికల్ లేకపోతే వినియోగదారుడి వాహనం వాడుకున్నట్లయితే రైతులకు రూ.700 చెల్లించాలని చెప్పారు. అలా జరగని పక్షంలో నియంత్రిక కింద ఉన్న రైతులకు ప్రతి రోజు ఒక్కొక్కరికి రూ.200 దాకా స్థానిక అధికారులు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరైనా ప్రాణాలు కోల్పతే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి రూ.5లక్షలు వారికి చెల్లించాల్సిన బాధ్యత పంపిణీ సంస్థలపై ఉందని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు నివారించడానికి కూడా అనేకమైన చర్యలు చేపట్టే బాధ్యత కూడా డిస్కంలపై ఉందన్నారు. రాష్ట్రం సాకారమయ్యాక అత్యంత పెట్టుబడులు పెట్టిన సంస్థల్లో నీటిపారుదల సంస్థ తరవాత విద్యుత్ సంస్థే అని గుర్తు చేశారు. విద్యుత్ రంగంలో కేవలం మౌలిక సదుపాయాలు కల్పించడం కోసమే ప్రభుత్వం రూ.38 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. విద్యుదుత్పత్తి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.45వేల కోట్లు ఖర్చు చేయడమే కాకుండా రానున్న రోజుల్లో తెలంగాణ మిగులు విద్యుత్ రంగంగా సాకారం కానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ వినియోగం పెరుగుతున్నందున ప్రభుత్వం రోజుకు రూ.35 కోట్లు వెచ్చించి దాదాపు 38 లక్షల యూనిట్ల కరెంటును కొంటున్నారని చెప్పారు. కనుక వినియోగదారులు, రైతులు కరెంటును పొదుపుగా వాడాలని సూచించారు. అనంతరం వినియోగదారులను ఒక్కొక్కరిగా పిలిచి సమస్యలను విన్నారు. అందులో కొందరు మీడియాకు గాని, ప్రజలకు గాని సదస్సుపై సరైన సమాచారం ఇవ్వని స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన శ్రీకంత్ అనే రైతు మాట్లాడుతూ శ్రీశైలం ముంపు గురయేయ గ్రామం గుమ్మడం గ్రామమని, నాలుగు నెలలు ఊర్లోని పొలాలన్నీ నీటిలో మునిగి ఉండి నాలుగు నెలల తరవాత వ్యవసాయం చేసుకునే వీలుంటుందని చెప్పారు. అధికారులు లంచాలు తీసుకొని అంక్రమంగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంతో కాలువల్లోని నీటిని కొందరు మోటార్లు పెట్టి అక్రమంగా తోడేస్తున్నారని అన్నారు. దీంతో లోవోల్టేజి సమస్య వచ్చి ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. దీనిపై అధికారులకు చెప్పి దానికి సంబంధించిన రుసుము చెల్లించి ఏళ్ల గడుస్తున్నా స్పందించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటికి చెందిన అన్ని ప్రూఫ్స్ ఇస్తే ఉన్నతాధికారులు సదరు అధికారులపై చర్యలు తీసుకోవడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. దీనికి స్పందించిన శ్రీరంగారావు వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సదస్సుపై వినియోగదారులకు సమాచారం ఇవ్వడంలో స్థానిక పెబ్బేరు విద్యుత్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఇక పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన తాతాయ్య అనే రైతు కరెంటు సమస్యలపై గత ఏఈ శివ కుమార్ యాదవ్ కు ఫిర్యాదు చేయగా 70 ఏళ్ల వృద్ధుడినని చూకుండా నాపై అనుచితంగా మాట్లాడారని, మందలించారని బాధ పడ్డారు. అదేవిధంగా రెండేళ్లవుతున్నా తన సమస్య ఇంకా పరిష్కారం కాలేదని పెద్దలు పట్టించుకోవాలని కోరారు. దీనిపై స్పందించి శ్రీరంగారావు పెబ్బేరు మాజీ ఏఈ శివకుబార్ యాదవ్పై చర్యలు తీసుకుంటామని, సీఎండీ రఘుమారెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఇక జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లికి చెందిన రైతు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తన పొలంలో బావి దగ్గర నుంచి మోటారు వరకు స్తంభాలు పాతి కనెక్షన్ ఇవ్వాలని ఏఈ బాలస్వామిని కలిసి అందుకోసం కట్టిన డీడీలను సమర్పించగా.. ఏఈ వాటిని చించి చెత్త బుట్టలో పడేశారని, ఆ ముక్కలను తీసుకెళ్లి గద్వాల ఎస్ఈ ఆఫీసులో ఇచ్చినా న్యాయం జరగలేదని చెప్పారు. దీంతో శ్రీరంగారావు స్పందించి ఎస్ఈ శ్రీనివాస్రెడ్డికి చెప్పి ఏఈ బాలస్వామిని అందరి ముందే మందలించారు. రైతులు వస్తే స్నేహపూర్వకంగా వారితో మాట్లాగి పనులు చక్కబెట్టాలి కాని వారిని కసురుకోవడంలాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వారి కోసం వనపర్తి, గద్వాల జిల్లాలకు సంబంధించి కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామని ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా వారు 73826 05903, గద్వాల వారు 79010 99649కు కాల్ చేసి తమ సమస్యలు చెప్పుకోవచ్చని, అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తారని, లేని పక్షంలో వారిపై కఠిన చర్యలుంటాయని చెప్పారు. అదేవిధంగా వినియోగదారులు నేరుగా ఆన్లైన్లోనూ ఫిర్యాదు చేయవచ్చని అందుకు 040 2311127/28, ఫ్యాక్స్ నంబరు : 23397489, లేదా ఎస్ఈసీవైఏజీవోవి.ఐఎస్ను మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

కారు, ఆటో డీ : పలువురికి గాయాలు

నవతెలంగాణ - కోడేరు

మండల పరిధి లోని ఎ త్తం క్రాస్ రోడ్ దగ్గర ఆటో, కారు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఎత్తం గ్రామానికి చెందిన సాల్మన్ రాజు యొక్క ఏపీ 21 వై 5745 గల ఆటో ఎత్తం గ్రామంలో నుంచి 5 మంది గ్రామస్తులను ఎక్కించుకొని కొల్లాపూర్ కు వెళుతుండగా సోమవారం ఉదయం 10 గంటలకు మార్గమధ్యలో ఏత్తం క్రాస్ రోడ్ వద్ద, నర్సాయిపల్లి కి చెందిన కేతూరి భవాని శంకర్ తండ్రి రాజు అనే వ్యక్తి టీఎస్08 ఎఫ్ ఎక్స్ 7569 నెంబర్ గల కారు ను అతివేగంగా నడిపి సాల్మన్ రాజు యొక్క ఆటోకు ఢీకొనగా ఆటో డ్రైవర్ సాల్మన్ రాజు తో పాటు ఐదు మంది ఎత్తం గ్రామస్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో బాధితులను కొల్లాపూర్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి తీవ్రంగా ఉన్న వారిని జిల్లా ఆస్పత్రికి తరలించారు.ఇట్టి విషయంపై కోడేరు మండల ఎస్సై నరేందర్ రెడ్డి కారు డ్రైవర్ పైన సెక్షన్ 337 ఐపిసి క్రింద కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



మహబూబ్ నగర్ : మతాలకు అతీతంగా భారత జాతిని ఐక్యం చేసిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని తెలంగాణ ఉద్యమనేత, సామాజిక వేత్త, బీఆర్ఎస్ నాయకుడు హనీఫ్ అహ్మద్ కొనియాడారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత, సామాజికవేత్త, బీఆర్ఎస్ నాయకుడు హనీఫ్ అహమ్మద్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగాధనుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఆయన మతాలకతీతంగా భారతదేశాన్ని ఒక సమైక్య జాతిగా నిలబెట్టం కోసం కృషి చేశాడని తెలిపారు. ఆయన నిర్మించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లో అనేక మంది ముస్లింలు, హిందువులు, సిక్కులు ఉన్నతమైన పదవులలో కమాండర్ స్థాయిలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భారతదేశం అంటేనే విభిన్న వర్గాలు, సంస్కృతులు,మతాల నిలయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవచారి,టిఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.ఖలీల్, జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, సీనియర్ మైనార్టీ నాయకులు నిజాముద్దీన్, కార్మిక సంఘం నాయకుడు జలాల్ పాషా, టీపీఎఫ్ నాయకులు భూషణ్, టి వి నాయకులు నరసింహ, జైపాల్, మైనార్టీ నాయకులు నూరుల్ హసన్, విద్యార్థి సంఘం నాయకులు ఆమేర్ సోహెల్, ముక్తార్,మొహమ్మద్ జహంగీర్, అఖిఫ్, సయ్యద్ గౌస్ తదితరులు ఉన్నారు.

జడ్చర్ల టౌన్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని జడ్చర్ల మున్సిపాల్ ఛైర్పర్సన్ శ్రీమతి దోరేపల్లి లక్ష్మీ రవీందర్ జడ్చర్ల మున్సిపల్ పరిధి కావేరమ్మ పేటలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేశారు. , ఈ కార్యక్రమంలో2 వ వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాలిక్ షాకీర్ , పాలాది రాంమోహన్, కృష్ణా రెడ్డి ,మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం ,బుక్క నరసింలు , మిద్దె మల్లేష్ ,గణేష్ యూత్ సేన సభ్యులు గొనెల నరేందర్, బుక్క శివ, గుండు శ్రీశైలం, మిద్దె నాగరాజు, విజయ్, గోనెల ఆంజనేయులు, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర సమర వీరులలో అగ్రగాన్యుడని పట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మహా నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.

‘ నిరుద్యోగ బృతిని చెల్లించాలి ’

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ వెంటనే రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరుతూ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వినోద్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ నీరు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో 1200 మంది ఆత్మబలిదానం చేసుకున్నట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ నాటి నుంచి ఉద్యోగ నియామకాలు ఆశించిన స్థాయిలో లేవన్నారు. 2018 సాధారణ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి రూ.3016/-లు అందిస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని ఆరోపించారు. నాలుగేళ్లు గడిచినా ఇప్పటికే నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. 2019 జనవరి నుండి 2023 జనవరి వరకు ఈ రాష్ట్రంలోని నిరుద్యోగులకు రావాల్సిన నిరుద్యోగ బృతి బకాయి ప్రతి ఒక్కరికి రూ. 1,47,784/-లు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల 3వ తేదీ నుంచి జరిగే బడ్జెట్ సమావేశాలలోగా పూర్తి బకాయిలు చెల్లించాలని, ఫిబ్రవరి నుండి ప్రతి నెలనెల క్రమం తప్పకుండ నిరుద్యోగ బృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాలలోపు నిరుద్యోగులందరికీ రావాల్సిన నిరుద్యోగ బృతి బకాయిలు బ్యాంకు ఖాతాలలో జమ చేయాలనీ, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరిస్తూ, ఈ పోరాటం మహబూబ్ నగర్ జిల్లా నుండే ప్రారంభిస్తామని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ సల్మాన్, నాయకులు తాహెర్, ఫాహీం తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండడం అవసరమని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా అగ్నిమాపక శాఖ, జడ్చర్ల పోలేపల్లి సెజ్ లోని ఎస్ వికెఎం పాఠశాల విద్యార్థులు సంయుక్తంగా అగ్ని ప్రమాదాల నివారణ పై ఏర్పాటు చేసిన అగ్ని ప్రమాదాల నివారణ ప్రదర్శనను ఆయన తిలకించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు ఎక్కువగా వంటగదులలో, ఫ్యాక్టరీలలో తదితర ప్రాంతాల్లో చోటు చేసుకుంటాయని తెలిపారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఎలా నివారించుకోవాలో అగ్నిమాపక శాఖ ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించడం పట్ల ఆయన అగ్ని మాపక శాఖ సిబ్బందిని,ఎస్ వి కె ఎం పాఠశాల విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్లలో వంట సోడా 4,5 కిలోలు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రమాదం జరిగినప్పుడు తినే సోడాను ఉపయోగించి అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రజావాణి సందర్భంగా ప్రజావాణి కి వచ్చే ప్రజలతోపాటు, అధికారులు సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సోమవారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇదే కార్యక్రమాన్ని తిరిగి గణతంత్ర దినోత్సవం రోజున పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించాలని ఆయన ఆగ్నిమాపక శాఖ అధికారి సుధాకర్ ను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా అధికారులు,ఎస్ వి కె ఎం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో రెడ్ క్రాస్ సేవలను బలోపేతం చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా రెడ్ క్రాస్ సేవలను మండల స్థాయిలో మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా శాఖ నిర్వహించిన బ్లాంకెట్లు హైడ్రోజన్ కిట్ల పంపిణీ లో కలెక్టర్ పాల్గొని సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రారంభోత్సవం ఉంటుందని కలెక్టర్ తెలిపారు రెడ్ క్రాస్ ద్వారా జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ, మండల స్థాయిలో రెడ్ క్రాస్ సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇందుకుగాను రెడ్ క్రాస్ తరవున మండలాలలో ప్రత్యేక సమావేశాలను నిర్వహించాల్సిందిగా ఆయన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు లయన్ నటరాజ్ ను ఆదేశించారు. 140 మంది ఆసుపత్రి కార్మికులకు హైజీన్ కిట్లను అందజేశారు . రెడ్ క్రాస్ ద్వారా మంచి కార్యక్రమాలు చేపడుతున్నందుకు అభినందించారు. ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టాలని, రెడ్ క్రాస్ కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆయన కోరారు. రెడ్ క్రాస్ కు అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కిషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు డాక్టర్ శామ్యూల్, ట్రెజరర్ జగపతిరావు ,డాక్టర్ జీవన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ శిరీష తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

ఆసుపత్రి కార్మికులకు అండగా ఉంటాం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. సోమవారం రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఆసుపత్రి శానిటేషన్ సిబ్బందికి ఉలెన్ రంగులు, హైజీనిక్ కిడ్స్ పంపిణీ పంపిణీ చేశారు. అనంతరం 2023 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటరీ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆసుపత్రికి వచ్చే ప్రజలకు తల్లిని మరిపించే మాదిరిగా సేవలందించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కిషన్, మాజీ సూపరింటెండెంట్ ప్రముఖ వైద్యులు డాక్టర్ సామెల్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ వారి సహకారంతో ఆస్పత్రి శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు హైజినిక్ కిడ్స్, ఉలెన్ రగ్గులను పంపిణీ చేయడం జరిగింది-ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ, వైద్య సిబ్బంది సేవలు మరువలేనివి అని కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది పేద జనమని వారికి సేవ చేయడం గొప్ప అదృష్టమన్నారు. . ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ జీవన్, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎం. మధుసూదన్ రెడ్డి, ఆస్పత్రి ఆర్ఎంఒ డాక్టర్ కార్తీక్, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.సురేష్, నర్సింగ్ సూపర్డెంట్ అల్బీన, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ మరియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నేతలు భాస్కరు, కిషోర్, వరప్రసాద్, చెన్నయ్య, మొగులయ్య, రంగయ్య,దేవానంద్, యాదయ్య, రాఘవేందర్, యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్, సాయి ప్రకాష్, భీమయ్య మన్యం మన్యం అంజయ్య కృష్ణ శాంతమ్మ పద్మమ్మ, వసంత, సత్యమ్మ లక్ష్మి కవిత నాగలక్ష్మి జ్యోతి అలివేలమ్మ సునిత పద్మ వెంకట్ నర్సమ్మ ఇందిరా సవిత సంధ్య, సువర్ణ,సరోజ, వరలక్ష్మి వెంకటమ్మ, అరుణ, జమున చక్రి బాయ్,యాదమ్మ, జంగమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

‘ భావ ప్రకటన స్వేచ్ఛ పై హిందుత్వ వాదుల దాడిని వ్యతిరేకించండి ’

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



భారతదేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ పై హిందుత్వవాదులు చేస్తున్న దాడులను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని జేఏసీ నాయకులు కోరారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంఘాలు బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ను తదితరులు రోజురోజుకు దళితులపైన గిరిజనుల పైన మహిళలపై నా టీచర్ల పైన హిందుత్వ పేరుతో మూకుమ్మడి దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ మధ్య రాష్ట్రంలో నిజాంబాద్ జిల్లాలోని టీచర్ మల్లికార్జున్ పైన అదే విధంగా మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మండలం లోని హస్నాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ విద్యార్థి వేదిక నరసింహులు పైన దాడి చేసి కేసులు నమోదు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా బహిరినరేష్ రేంజర్ల రాజేష్ పైన స్వేచ్ఛ భావ ప్రకటన విరుద్ధంగా దాడులకు పాల్పడిన ఘటనను కూడా తీవ్రంగా ఖండిస్తున్నారు.ఈ కార్యక్రమంలో టీపీఎస్కే జిల్లా కన్వీనర్ వి కురుమూర్తి , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు , సిపిఐ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి రాంచందర్, సిపిఐ జిల్లా నాయకులు సురేష్ ,టిఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఖలీల్, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవ చారి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , డిటిహెచ్ జిల్లా కార్యదర్శి ఆదిత్య,ఐఎంటియు జిల్లా కార్యదర్శి వెంకటేష్, సిఐటియు జిల్లా కోశాధికారి బొల్లె చంద్రకాంత్, ఏంఆర్ఎఫ్ జేపీసీ రాష్ట్ర నాయకులు అనీఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ,పిడిఎస్యు జిల్లా నాయకులు సీతారాం, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ శ్రీదేవి, వ్యవసాయ కార్మిక సంఘం మోహన్ పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కొత్తకోట : హైదరాబాద్ లోని కింగ్ కోటిలో తెలంగాణ సరస్వతి భవన్లో సిరాజ్ డాన్స్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన రాక్ స్టార్ డాన్స్ ఫ్లోర్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చి బాలనంది అవార్డు కైవసం చేసుకున్నారు. ఈ పోటీలో బన్నీ మాస్టర్ శిష్యులు దాదాపు10 మంది విద్యార్థులు పాల్గొని డాన్స్ పోటీల్లో ఉత్తమ డాన్సర్లుగా ఎంపికై బాలనంది అవార్డును దక్కించుకున్నారని రాక్ స్టార్ డాన్స్ ఫ్లోర్ ఫౌండర్ కొరియోగ్రాఫర్ మాస్టర్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కొత్తకోట విద్యార్థులు ప్రతిభ చాటడం గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. కొత్తకోట రాక్ స్టార్ డాన్స్ ఫ్లోర్ ఫౌండర్ బన్నీ మాస్టర్ ఉత్తమ కొరియోగ్రాఫర్గా ఎంపికయ్యారు.మాస్టర్ ఉత్తమ కొరియోగ్రాఫర్గా కళానంది అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ తమ విద్యార్థుల ప్రతిభ, మా కష్టం ఈ అవార్డులతో దక్కిందని అన్నారు. ఈ అవకాశం కల్పించిన సిరాజ్ డాన్స్ అకాడమీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పోలీసు 'ప్రజావాణి'కి పది ఫిర్యాదులు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



పోలీస్ ప్రజావాణికి సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 10 మంది ఫిర్యాదులు అందజేశారు. జిల్లా ఎస్పీ కే అపూర్వరావు ఫిర్యాదు దారుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సంబంధిత పోలీసుఅధికారులకు ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశి ంచారు.ప్రజావాణికి అందినటువంటి ఫిర్యాదులు నాలుగు భూ సంబంధిత, మూడు భార్యాభర్తల ఫిర్యాదులు, మూడు గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు.

అధికారంపై కాంగ్రెస్‌వి పగటికలలు

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

నవతెలంగాణ - వనపర్తి రాష్ట్రం, దేశంలో అధికారంపై కాంగ్రెస్‌వి పగటికలలు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిజినేపల్లి లో దళిత, గిరిజన ఆత్మగౌరవ సభలో కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి పైవిధంగా స్పందించారు. పాలమూరు ఎత్తిపోతల జాప్యానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి అడ్డంకులు సృష్టించకుంటే ఈ పాటికే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తయ్యేవన్నారు. ఇప్పటికీ సుప్రీంకోర్టులో కేసులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ నాయకత్వంలో నేడు 11 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నదని, పాలమూరు -రంగారెడ్డి పూర్తయితే రాబోయే రెండేళ్లలో 23, 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్న నిజం ప్రజల కళ్లముందు కనిపిస్తున్నదన్నారు. జాతీయ పార్టీగా కాంగ్రెస్ పార్టీ విఫలం అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్రలో వైఫల్యమే నేటి బీజేపీ నియంతృ త్వానికి కారణం అన్నారు.గుజరాత్‌లో ఎన్నికలు జరుగుతుంటే ప్రచారా నికి వెళ్లని రాహుల్ గాంధీ బీజేపీని ఎలా ఓడిస్తారని ప్రశ్నించారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం రోడ్డెకితే ప్రతిపక్ష పాత్ర పోషించకుండా కాంగ్రెస్ చతికిలపడి పోయిందని విమర్శించారు.జాతీయ పార్టీగావ్యవహరించాల్సిన కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీలతో గిల్లికజ్జాలు పెట్టుకుని ఉనికిని కోల్పోతున్నదని చురకలంటించారు. కేంద్రంపై, బీజేపీపై పోరాడుతున్నది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. తెలంగాణ వ్యతిరేకులకు ఊతమివ్వడం, తెలంగాణ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర ఎన్నడూ పోషించలేదన్నారు. రాష్ట్రం లో గెలుపు సంగతి తర్వాత మొదలు కాంగ్రెస్ ఇంటిపోరు తేల్చుకోవాలని సూచించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ- ఆత్మకూర్

పట్టణంలోని మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. మండలంలోని మూలమల గ్రామానికి చెందిన వెంకట కుమార్‌కి రూ.20వేలు, బొబ్బిలి వెంకటయ్యకు రూ. 21,600ల చెక్కులను అందజేశారు.సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చెక్కులు అందజేసినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బీసీల మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ , ములమల్ల సర్పంచ్ ప్రశాంతి రాజు, గ్రామ అధ్యక్షుడు భీమన్న, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు పాషా, గ్రామ యూత్ అధ్యక్షుడు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - వనపర్తి

తెలంగాణ గీత కార్మికుల సంఘం 2023 క్యాలెండర్‌ను జిల్లా కేంద్రంలోని కల్లుగీత పారిశ్రామిక సంఘం కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యు లు రామచంద్రగౌడ్ మాట్లాడుతూ 560 జీవో ప్రకారం సొసైటీలకు ఐదు ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలన్నారు. కోటివరాల పథకంలో ఇచ్చిన భూములకు నీటి వసతి కల్పించి పొట్టి తాటి, ఈత , ఖర్జూర , జీనుగు మొక్కలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ ప్రమాద నివారణకు సేఫ్టీ మోకు ఇవ్వాలని,సభ్యులైన వారందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని కోరారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమంపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో రామచంద్ర గౌడ్, కల్లుగీత పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకట స్వామిగౌడ్,మల్లికార్జున్‌గౌడ్, రవీందర్‌గౌడ్, కురుమూర్తి గౌడ్ పాల్గొన్నారు.

జూరాల నీటి కోసం రోడ్డెక్కిన రైతులు



చిన్నంబావి : జూరాల సివరాయికట్టు చిన్నంబావి మండల రైతులు మండలకేంద్రంలో సోమవారం నీళ్ల కోసం రోడ్డెక్కి ధర్నా చేశారు. మాజీ మంత్రి జూపల్లి రైతులకు మద్దతు తెలిపి మాట్లాడుతూ గతంలో నేను రైతులకు చివరాయకట్టు వరకు సాగునీరు అందించినట్లు వివరించారు. ప్రస్తుత పాలకులకు సొంత పనుల మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ఎద్దేవాచేశారు.రైతులు సమస్యలను విస్మరించి కాలయాపన చేస్తున్న నాయకులకు భరతం పట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కార్యక్ర మంలో రామచంద్రారెడ్డి కృష్ణ ప్రసాద్ వడ్డేమాన్ బిచ్చన్న రంజిత్ కుమార్ తేజ రెడ్డి సురేందర్ సింగ్ అయ్యవారిపల్లి తిరుపతయ్య జూపల్లి వర్గీయులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

దాడులను అరికట్టాలి : ఐక్యవేదిక అధ్యక్షుడు

నవ తెలంగాణ - వనపర్తి రూరల్

ప్రజలకు రాజ్యాంగం కల్పించిన బావస్వేచ్ఛ ప్రకటనను అడ్డుకోవడం, దాడులు చేయడం అనాగరికమని ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్‌యాదవ్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో స్వేచ్ఛ జేఏసీ అధ్యక్షుడు బొల్లి ఆడం రాజు దేవిద్రాజు కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్ , మాజీ పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ ,సీఐటీయూ నాయకులు రాజు కేవీపీఎస్ నాయకులు భగత్, ఎమ్మార్పీఎస్ లక్ష్మయ్య, వైఎస్సార్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు , జానంపేట రాములు, డీ కృష్ణయ్య, సీపీఎం నాయకులు నాగేంద్రం, గోపాలకృష్ణ, డీవైఎఫ్ఐ సుదర్శన్ ఐద్వా నాయకురాలు సాయిలీల మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తున్న మూక దాడులను అరికట్టాలన్నారు.

'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

• కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాషా



నవ తెలంగాణ - వనపర్తి

ప్రజావాణికి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలోప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కలెక్టర్ వివిధప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్‌లకు సంబంధి ంచిన దరఖా స్తులు 5, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 29, మొత్తం 34 దరఖాస్తులను స్వీకరించి నట్లు తెలిపారు. జిల్లా అధికారులు దరఖాస్తులను పరిశీలి ంచి, పరిష్కరించాలన్నారు. అనంతరం "కంటివెలుగు" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు 18ఏళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేలా కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కంట "వెలుగు కార్యక్రమ వివరాలను ప్రతిరెండు గంటలకు ఒకసారి రిపోర్టులు అందించాలని ఆదేశించారు. కంటివెలుగులో కంటి పరీక్షలు నిర్వహించి, రీడింగ్ అద్దాలను అందించాలన్నారు. కంటిపరీక్షల నిమిత్తం వచ్చేవారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారాలలో ప్రత్యేక అధికారులు కంటి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. 100 వంద రోజుల కార్యక్రమంలో భాగంగా విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డీ.వేణు గోపాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో రెడ్ క్రాస్ అగ్రస్థానం

• కలెక్టర్ షేక్ యాస్టిన్ భాష



నవ తెలంగాణ - వనపర్తి

రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో వనపర్తి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ షేక్ యాస్టిన్ భాష తెలిపారు. సోమవారం రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదును జిల్లా అధికారులతో జిల్లా పాలన అధికారి షేక్ యాస్మీన్ బాషా సమీక్ష నిర్వహించారు. 2022-23 అర్థిక సంవత్సరంలో 1.4.2022 నుంచి ఇప్పటి వరకు 8,34.000 విలువగల సభ్యత్వాన్ని నమోదు చెసి వనపర్తి జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలపారని పేర్కొన్నారు. జిల్లా మొదటి స్థానములో రావటానికి కృషి చేసిన జిల్లా అధికారులను అభినందించారు. ఇంతవరకు రూ. 8,34, 000లు విలుజేసే సభ్యత్వాలలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ రూ.2,58,000లు మొదటి స్థానంలో నిలువగా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రూ.96,000లు విలువైన సభ్యత్వాలు చేసి రెండో స్థానంలో నిలిచారన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింహులు రూ.61000ల మూడవ స్థానం,మిషన్ భగీరథ ఈ ఈ మెగారెడ్డి రూ. 52000 లతో నాలుగోస్థానంలో నిలిచారని పేర్కొన్నారు. మిగతా జిల్లా అధి కారులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని సభ్యత్వ నమోదును ముందుకు తీసుకెళ్లి జిల్లా రెడ్‌క్రాస్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచి ంచారు. ఈ రోజు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింహులు రూ. 20000లు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ రూ.14000ల సభ్యత్వ రుసుంను కలెక్టర్ ద్వారా రెడ్ క్రాస్ చైర్మన్‌కు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డి.వేణుగోపాల్, రెడ్‌క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబోద్దీన్, డీపీఆర్వో ఎం.ఏ రషీద్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శివస్వాముల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని చింతల అభయ ఆంజనేయ రామలింగేశ్వర ఆలయంలో సోమవారం శివ స్వాముల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు శ్రీశైలం గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివస్వాముల శివదీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో నూతన శివస్వాముల సమక్షంలో నూతన కమిటీని నియామకం చేసినట్లు తెలిపారు. శివదీక్ష స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం కొనసాగించుటకు నూతన కమిటీ నియామకం జరిగిందని చింతల హనుమాన్ ఆలయంలో శివమాల దీక్షలతో పాటు నిత్య పారాయణ కార్యక్రమాలు , దీక్ష ,ప్రత్యేక పూజా కార్యక్రమాలు భజన , కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా పరశురాం, కోశాధికారిగా బోయ మురళి, ఉపాధ్యక్షులుగా గోకం శాంతి, వీ రామస్వామి, ఎద్దుల రవి, గౌరవ అధ్యక్షులుగా ధర్మయ్య, ఆర్. బాలు గౌరవ సలహాదారుడుగా నాశనల్లి శ్రీనివాసులు, అంజి, ప్రచార కార్యదర్శిగా వి భాను ప్రకాష్, మలిరెడ్డి, కార్యదర్శులుగా వెంకటస్వామి, టి శంకర్ ,అశ్విని శివ ,శాఖాపూర్ కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా గోకం నవీన్, భాను, చంటి, కొమ్ము శంకర్, రఘు, గుణశేఖర్, శ్రీకాంత్, మొబైల్ రవి ,వీ రామన్ గౌడ్, రాజారెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాల కోసం పోరాడాలి : జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



ఆత్మకూరు : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అమలు కోసం పోరాడాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో నిర్మాణరంగ కార్మికుల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో అమలవుతున్న పథకాలు నత్తనడకన కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్డు నిధులు ఉన్నప్పటికీ కార్మికుల ఖాతాలో జమ చేయడంలో ప్రభుత్వం లేబర్‌అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ వైఖరికి నిరసనగా పెండింగ్ దరఖాస్తుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని,పెళ్లికానుక డబ్బులులక్షకు పెంచాలని, సహజ మరణానికి ఇచ్చే డబ్బులను ఐదు లక్షల కు పెంచాలని తదితర సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 1న కలెక్టర్ కార్యాలయాల్లో జిల్లాల్లో జరిగే ధర్నాలోనిర్మాణ కార్మికులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాములు, ఇంద్రన్న , వెంకటన్న, అజన్న, శివుడు ,రాములు, కుమార్, రాజు, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



పానగల్ : గిరిజన తండాలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు బాల్యా నాయక్ కోరారు. తెలంగాణ రాష్ట్ర నియ ంత్ర మండలి, విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వినియోదారుల ముఖా ముఖి కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని 44 గ్రామ పంచాయతీలో విద్యుత్ సమస్య ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్తంభాలను ఏర్పాటు చేయాలని , విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, గిరికాస్ కింద మంజూరైన విద్యుత్‌సరఫరా చేయా లని సూచించారు. పాన్గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో 30 స్తంభాలు శిథిలావస్థలో ఉన్నప్పటికీ అమలు చేయడం లేదన్నారు. వాటిస్థానంలో కొత్త స్తంబాలని, 25 కేజీ ఆరు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి కొత్త కాలనీలో కనెక్షన్ ఇవ్వాలని సూచించారు. గిరివికాస్ కింద రేవల్లి మండలం కేశంపేట తండా 11 మంది రైతులకు గిరివికాస్ స్కీం కింద విద్యుత్ సరఫరా చేయమని ఆదేశాలు ఉన్నప్పటికీ అమలు చేయడం లేదన్నారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలపై తన్నీరు రంగారావు చైర్మన్‌కు డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమస్యలపై పూర్తిగా విచారణ చేపట్టి పరిష్కరిస్తామని పేర్కొన్నారని తెలిపారు.

చౌడేశ్వరిదేవికి పట్టుచీర సమర్పించిన ఆలయ కమిటీ



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు పురపట్టణంలో మాఘమాస శుద్ధ విది య చౌడేశ్వరీ దేవి జాతర మహెూత్సవాన్ని పురస్క రించుకొని గ్రామదేవతను ఏటా షిరిడీ సాయి సేవా సమితి, కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టుచీర, సారే, గాజులు, పండ్లు సమర్పించారు. ఆచారం ప్రకారం సోమ వారం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం దగ్గర నుంచి బాజభజంత్రీలతో, భజన చేసుకుంటూ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పట్టుచీర, సారే, గాజులు, పూలు, పండ్లు సమర్పించారు. పెబ్బేరు పట్టణాన్ని అభివృద్ధి చేయి తల్లి అని మనసారా కోరుకున్నట్లు సాయి సేవా సమితి సభ్యులు, కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి : ఈ నెల 25న ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 09.00 గంటల నుంచి నిర్వహించనున్న ప్రత్యేక "కంటి వెలుగు" శిబిరంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక కంటివెలుగు శిబిరాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత



నవతెలంగాణ - ఆత్మకూరు

మండలంలోని మూలమల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీజీఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు సత్యమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీమెటీరియల్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు. గతంలో కూడా వీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెటీరియల్‌ను అందజేసినట్లు ఈసందర్భంగా ఆమె గుర్తుచేశారు. వీజేఆర్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వీజేఆర్ ఫౌండేషన్ వాలంటీర్లు అనిల్, లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



నవతెలంగాణ - పెద్దమందడి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కంటివెలుగు' కార్యక్రమాన్ని మండలంలోని వెల్టూరులో స్పెషల్ ఆఫీసర్ (ప్రత్యేకాధికారి) రఘునాథ్‌రెడ్డి,ఎంపీడీవో అఫ్జల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క వృద్ధుడికి విధిగా కంటి పరీక్షలు చేయించాలని అన్నారు. అదేవిధంగా పల్లె ప్రగతి, ప్రకృతి వనం,నర్సరీని పరిశీలించారు. మొక్కలకు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా నీరు పట్టి మొక్కలు ఎదిగేటట్లు చూడాలని పేర్కొన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు శుభ్రంగా ఉంటే గ్రామస్తులు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

నవజాత శిశువుల సంరక్షణపై అవగాహన



నవతెలంగాణ -పెద్దమందడి

మండలకేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో నవజాత శిశువుల సంరక్షణపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధా అంగన్వాడీలకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మా ట్లాడుతూ జిల్లా ఐసీడీఎస్ అధికారుల ఆదేశాల మేరకు.. అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బలహీనమైన శిశువుల సంరక్షణ గ్రామంలో ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికీ తిరుగుతూ బాలింతలు, గర్భిణులకు పుష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బయట ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించే విధంగా కార్యకర్తలు చూడాలని అన్నారు. గర్భిణులు, బాలింతలను రిజిస్టర్‌లో పేరు నమోదు చేయాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలుకు నవజాత శిశువుల రక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, నారాయణమ్మ, రామచంద్రమ్మ వెంకటేశ్వరమ్మ శారద వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నేతాజీకి ఘన నివాళి

వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణఅధ్యక్షుడు చీర చందర్, కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు డీ. కిరణ్‌కుమార్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు కమర్మియా, మైనార్టీ పట్టణ అధ్యక్షుడ కౌన్సిలర్ రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు , సమ్మర్ బాబా, వెంకటేష్ , మన్నెంకొండ, జాన్ , నరసింహ, చరణ్ , మన్యం తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలలో ఎమ్మెల్యే హాజరు

నవ తెలంగాణ - వంగూరు

వంగూరు మండలంలోని సర్వారెడ్డిపల్లి తండ గ్రామపంచాయతీలోని నెల్లిగుట్ట ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని ప్రత్యేక గంధాన్ని ఏర్పరిచి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉర్సు ఉత్సవాల ట్రస్ట్ సభ్యులు మల్సూర్ ఖాన్ ఆయూబ్ జిల్లా కోఆప్షన్స్ సభ్యులు హమీద్ టిఆర్ఎస్ మండల నాయకులు గణేష్ రావు సురేందర్ రెడ్డి లాలు యాదవ్ పుల్లయ్య ఎల్లా గౌడ్ శ్రీనివాస్ రెడ్డి సూర్య నాయక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ నాలెడ్జ్ ఏంపస్ఎన్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అక్షర నిర్మాణ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు మహామేద రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ (జీకె) పోటీలలో పట్టణంలో ని ఏంపస్ఎన్ ఎక్స్ లెంట్ గ్రామర్ స్కూల్ లో 9.వ తరగతి చదువుతున్న అర్.రాంప్రసాద్ అనే విద్యార్థి తెలంగాణ రాష్ట్ర స్థాయి లో రెండవ బహుమతి పొందారు. సోమవారం విద్యార్థి ని పాఠశాల చైర్మన్ శ్రీ సీఎం రెడ్డి, ప్రిన్సి పాల్ శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఎంరెడ్డి మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ప్రోత్సాహంతో.. రాష్ట్రస్థాయి జీకే టెస్టుల్లో రెండవ ర్యాంక్ సాధించడం హర్షించ తగ్గ విషయమన్నారు. విద్యతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులు రాణించాలని,అందుకు తగ్గట్లుగా పాఠశాలలో పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాల పైన విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సుకొవాలని సుచించారు.

విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు.

నవతెలంగాణ కందనూలు



జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సూచనల మేరకు జనవరి 25వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉదయం 10 గంటలకు వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ తాలూకాలోని విద్యార్థులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ నందు, కొల్లాపూర్ తాలూకాలోని విద్యార్థులకు జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల కొల్లాపూర్ నందు, అచ్చంపేట తాలూకా విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అచ్చంపేట నందు, కల్వకుర్తి తాలూకా విద్యార్థులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కల్వకుర్తి నందు పోటీలు నిర్వహించబడునని పాల్గొన్న వారి నుండి ఉపన్యాస మరియు వ్యాసరచన పోటీలలో ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఆయా తాలూకాల ఆర్డీవోల మీదుగా జనవరి 25వ తేదీ సాయంత్రం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానం చేయనున్నట్లు డీఈవో గోవిందరాజులు ఒక ప్రకటనలో ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి 9989821105 ని సంప్రదించాలని ఆయన కోరారు.

2022 మే లో పబ్లిక్ పరీక్షలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులివ్వాలి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

గత సంవత్సరం మే 2022 లో వేసవి సెలువులలో పదవ తరగతి ఎస్ఎస్సి పరీక్షల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులందరికి సంబంధిత సెలవులు మంజూరు చేయాలని మండల విద్యాధికారి గారికి సోమవారం యుటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులను అనుసరించి జిల్లా విద్యాధికారి నాగర్ కర్నూల్ వారు ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా తిమ్మాజీపేట మండలంలో కూడా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులందరికి సంపాదిత సెలవులు మంజురు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యయ ఫెడరేషన్ తిమ్మాజీపేట మండల అధ్యక్షులు ఎండి. నసీర్, ప్రధాన కార్యదర్శి ఎమ్ శ్రీనివాస్ మండల విద్య అధికారి శ్రీనివాసులు కు వినతిపత్రం అందచేసిన వారిలో ఉన్నారు.

బిఆర్ఎస్ మోటర్ సైకిల్ ర్యాలీ

నవతెలంగాణ - తిమ్మాజీపేట

తిమ్మాజీపేటలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ చేశారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి రైతుల కోసం నిర్మించనున్న మార్కండేయ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి అపవిత్రం చేశారని ఆరోపిస్తూ కృష్ణా నది జలాలతో శుద్ధి చేస్తామని ఈ మేరకు టిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిమ్మాజిపేట అంబేద్కర్ విగ్రహం నుండి బిజినపల్లి మండలం శాయస్ పల్లి వరకు మోటార్ సైకిల్ ర్యాలీతో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఇదిలా ఉండగా పార్టీ మండల కార్యదర్శి స్వగ్రామం వెంకయ్య పల్లి నుండి ఒక్క బైక్ కూడా రాకపోవడంపై పలువురు నాయకులు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, రైతుబంధు మండలాధ్యక్షుడు వెంకటస్వామి, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్, వైస్ చైర్మన్ రాందేవ్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు స్వామి డైరెక్టర్లు హుసేని, శ్రీరాములు, నాయకులు నాగేందర్ గౌడ్, పరంధాములు గౌడ్, ఆయుఖాన్, లింగం, కొత్త వెంకటేష్, రాజేందర్ రెడ్డి, రమేష్ అబ్బసలి వెంకటయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

బ్రిడ్జ్ , బిటి రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామం నుంచి చేర్యూర్ వరకు 2.5 కిలోమీటర్లు బి టి రోడ్డు , వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జైపాల్ కు వ్యాజి సర్పంచ్ గోపాల్ నాయక్ సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. త్వరలో రోడ్డు నిర్మాణం , బ్రిడ్ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు గోపాల్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్ నాయక్, టక్రియ నాయక్ , నగయ్య తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి '

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్ పి చైర్ పర్సన్ శాంత కుమారి అధ్యక్షతన గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ అధ్యక్షతన విద్యా, వైద్యం పై జడ్పీ స్థాయి సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ శాంత కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగంలో గుణాత్మకమైన మార్పులను చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రసవాలకు వచ్చే మహిళలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వైద్యులు అత్యంత అప్రమత్తతో ఉంటూ ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన బాధ్యత డాక్టర్ల పైన ఉందన్నారు. విధుల నిర్వహణలో డాక్టర్లు నిర్లక్ష్యంగా ఉండకూడదు అన్నారు. జిల్లా ఆసుపత్రిలో వైద్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, వైద్యులు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 100శాతం అంధత్వ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్యం స్థాయి సంఘాలకు చైర్మన్గా వివరించిన వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, జడ్పిటిసిలు హరిచరణ్ రెడ్డి గౌరమ్మ, లక్ష్మమ్మ, రాంబాబు, నేజమ్మ ఆయా శాఖల జిల్లా అధికారులు వైద్యులు తదితరులు హాజరయ్యారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి : అఖిలపక్షం

నవ తెలంగాణ- కందనూలు

అనాధ పిల్లలను ప్రభుత్వమే ఆదుకుంటుందన్న కేసీఆర్ మాటను నిలబెట్టుకోవాలని ,మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జి గూట విజయ్ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జెట్టి చిన్న వెంకటేష్ జిల్లా అధ్యక్షుడు కురాకుల శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి మిద్దె రాములు అన్నారు. జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సంయుక్తంగా మాట్లాడుతూ ఈ సమాజంలో అనేక రూపాలలో అనాధలుగా మారుతున్న పిల్లల యొక్క పరిస్థితి దయనీయమైనది, వారు చదువుకోవాలన్న భవిష్యత్తులో జీవించాలన్న ఏ దిక్కుమక్కు లేకుండా ఉన్నటువంటి లక్షలాదిమంది అనాధలకు ఆశ్రయము కల్పించాలని కోరారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను అనాధ పిల్లలకు ప్రభుత్వమే అమ్మానాన్న అవుతుందని వారికి స్మార్ట్ కార్డులు ఐడి కార్డులు కేజీ నుంచి పీజీ వరకు విద్య జిల్లాకో అనాధాశ్రమం అనాధ ఆశ్రమాలు నడుపుతున్న వారికి ప్రభుత్వమే అండగా ఉంటదని హామీలు ఇచ్చి నేటికీ ఏడు సంవత్సరాల ఏడు నెలలు అవుతుందని తెలిపారు. అనాధలను ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత హక్కుల పోరాటసమితి జిల్లా నాయకులు బండి శేఖర్ ఎం ఎస్పి జిల్లా నాయకులు వెంకటయ్య, చెన్నయ్య, బోనాసి రాజు జంపుల్ రాజు రాములు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ కందనూలు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఇవిఎం) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఎన్నికలు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమీపం వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును కలెక్టర్ ఉదయ్ కుమార్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోతిలాల్, శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. జిల్లాకు నూతనంగా వచ్చిన ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన ఈవీఎంల పనితీరును ఈసీఎల్ నుంచి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులు రాజకీయ నాయకుల సమీక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు గోదామును తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పరిశీలిస్తున్నట్టు కలెక్టరు వివరించారు.కొత్తగా వచ్చిన ఈవీఎంలను ఈసీఐఎల్



నుండి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులు, అధికారులు, రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎంల పనితీరును పరిశీలించామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల దాడులకు వ్యతిరేకంగా మానవహారం



నవతెలంగాణ -అచ్చంపేటరూరల్

మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయుటకు భావ ప్రకటన స్వేచ్ఛపై మేధావులపై టీచర్లపై కవులపై రచయితలపై బీజేపీ దాడులు చేస్తుందని జేఏసీ నాయకులు అన్నారు. అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో స్వేచ్ఛ జేఏసీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మానవహారం చేశారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ చేసి జిల్లా నాయకులు మల్లయ్య మాట్లాడుతూ... మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయుటకు హిందూ రాజ్యం పేరుమీద ప్రశ్నించిన వారిపైన బిజెపి కేంద్ర ప్రభుత్వం దాడులు చేస్తుందని భావ ప్రకటన స్వేచ్ఛను గొంతు నొక్కుతుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని వాటి యొక్క విలువల్ని నాశనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం పూనుకుందని అందులో భాగంగానే ప్రైవేటీకరణకు వీటిని వేస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. లౌకిక ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం ఆర్థిక సార్వభౌమాధికారం సమైక్య విధానం నాశనం చేయడం కోసం కేంద్రీకృత రాజ్య స్థాపన ఒకే భాషా ఒకే మతం ఒకే సంస్కృతి ఒకే దేశం పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తుందన్నారు. ఇట్టి దాడులను నిరసిస్తూ రాబోయే కాలంలో స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లౌకికవాదులు అంబేద్కర్ లిస్టులు వామపక్ష పార్టీలు ప్రజాతంత్ర ఉద్యమ నాయకులతో పెద్ద ఎత్తున ఉద్యమం కార్యక్రమం చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. జేఏసీ ప్రజా సంఘాల, నాయకులు వి పర్వతాలు దేశనాయక్ గీత సి. ఆంజనేయులు, బి. ఆంజనేయులు, మల్లేష్ శంకర్ నాయక్ శ్రీనివాసులు, నరసింహ, ఆంజనేయులు, అశోక్ నిర్మల శివ వర్మ ఈశ్వర్ దశరథం, కాశన్న, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తెలంగాణ కోసం ఏనాడు కష్టపడలేదు

-కాంగ్రెస్ నేత మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి

నవ తెలంగాణ- కందనూలు

ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తెలంగాణ కోసం ఏనాడు కష్టపడలేదని కాంగ్రెస్ నేత మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం తన పదవిని తృణప్రాయంగా వదులుకున్నానని అన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తెలంగాణ కోసం ఏనాడు కష్టపడలేదని, బట్టల వ్యాపారం చేసుకుని టీడీపీలో చేరి నాపై పోటీ చేసి డిపాజిట్ కోల్పోయారన్నారు. వచ్చే 6 నెలల్లో మార్కండేయ రిజర్వాయర్ పూర్తి చేయకపోతే మరి జనార్దన్ రెడ్డి నీవు నాగర్ కర్నూల్ లో అడుగు పెట్ట పెట్టవద్దని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూస్తుంది భవిష్యత్తులో బీఆర్ఎస్ కు విఆర్ఎస్ తప్పదని విమర్శించారు. మార్కండేయ రిజర్వాయర్ వద్ద బాల్యా నాయక్ గొంతు పై కాలు పెట్టి చంపే ప్రయత్నానికి పాల్పడితే 307 సెక్షన్ ఎందుకు పెట్టలేదని పోలీసులను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆగడాలు అంతా చూస్తున్నారు. రాజకీయంగా ప్రజలకు అందుబాటులో ఉన్నా నాగర్ కర్నూల్ ప్రాంతంలో అన్ని సౌకర్యాలు సమకూర్చ. ప్రతి గ్రామానికి కరెంటు, నీరు, పాఠశాలలు హెల్త్ సెంటర్ అంగన్వాడీ సెంటర్, కమ్యూనిటీ హాల్స్, సబ్ స్టేషన్లు కట్టించింది నేనే అని అన్నారు. ఏమీ తెలియని ఎమ్మెల్యే మర్రి మెడికల్ కాలేజీ



తెచ్చానని చెప్పుకుంటున్నాడు. ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, కోయిల్ సాగర్, బీమా, నెట్టెంపాడు కాంగ్రెస్ హయాంలో కట్టామని గుర్తుచేశారు. నాగర్ కర్నూల్ ప్రాంత అభివృద్ధిపై మాట్లాడే హక్కు మర్రికి లేదన్నారు. మర్రి జనార్దన్ రెడ్డి చెరువులను కొల్లగొట్టి నల్ల మట్టి దోచుకున్నాడు, ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా కు పాల్పడ్డాడని ఆరోపించారు. అధికారులు ఎవరు పనిచేయాలన్నా ఎమ్మెల్యే పర్మిషన్ తీసుకోవాలని ఆంక్షలు విధించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ మీటింగ్ కు వెళ్తే ప్రభుత్వ పథకాలు కట్ చేస్తామని ప్రజలను బెదిరించడం పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్థం రవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. .

టీయూడబ్ల్యూ జే-హెచ్ 143 మహాసభలను జయప్రదం చేద్దాం

- ఫిబ్రవరి 5న నాగర్ కర్నూల్ లో ఉమ్మడి జిల్లా మహాసభలు
- జర్నలిస్టుల కు అండగా టీయూడబ్ల్యూ జె-హెచ్143
- మహాసభలకు మంత్రులు, మీడియా అకాడమీ చైర్మన్ రాక
- టీయూడబ్ల్యూజే-హెచ్ 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్.

నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5వ తేదీన టీయూడబ్ల్యూజే-హెచ్ 143 జర్నలిస్టు సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ద్వితీయ మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్, రాష్ట్ర నాయకులు దినకర్ రావు, జిల్లా నాయకులు,కే ఎస్,సురేష్,శేఖరాచారి, చంద్రశేఖర్ రావులు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టియుడబ్ల్యూజే హెచ్ 143 మహాసభలను ఘనంగా నిర్వహించడానికి సంఘం సమాయత్తం ఐయ్యింది అన్నారు. ఈ మహాసభలకు ఉమ్మడి జిల్లా కు చెందిన రాష్ట్ర మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పాటు రాష్ట్ర నాయకులు ఉమ్మడి జిల్లాలోని జిల్లా నాయకులు హాజరవుతున్నారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం గా అల్లం నారాయణ సారధ్యంలో జర్నలిస్టులు ఉద్యమించా రన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సహకారమైన అనంతరం తెలంగాణ జర్నలిస్టు ఫోరం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు హెచ్ 143 గా రూపాంతరం చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కృషి చేసిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి జర్నలిస్టులకు అండగా నిలిచారన్నారు. వృత్తి ధర్మంలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియా తో పాటు ఆ కుటుంబంలో చదువుకుంటున్న పిల్లల విద్యా కోసం మూడు వేల



రూపాయల స్టైఫండ్ ను నెలనెలా అందించడం జరుగుతుందన్నారు. దీంతోపాటు కరోనా మహమ్మారి సమయంలో పాజిటివ్ బారిన పడిన జర్నలిస్టులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు అందించేందుకు మీడియా అకాడమీ కృషి చేసిందన్నారు. దీంతోపాటు జర్నలిస్టులందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చే విధంగా తమ సంఘం కృషి చేస్తుందని, ఇప్పటికే అనేక ప్రాంతాలలో జర్నలిస్టులకు ప్లాట్లు ఇల్లు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జర్నలిస్టులు అందరికీ ప్లాట్లు అందించే విధంగా తమ సంఘం కృషి చేస్తుందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని. జర్నలిస్టుల కోసం కేటాయించిన నాలుగు ఎకరాలలో ప్రభుత్వపరంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహాసభల నాటికి జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసే విధంగా కృషి చేస్తున్నామని వారన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే-హెచ్ 143 నాయకులు హెచ్, ఉమాశంకర్, రాజేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

'సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో నడవాలి '

ఊరుకొండ : యువకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో నడవాలని..మాజీ సర్పంచ్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని నేతాజీ యువజన సంఘంలి మరియు నవ భారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్ హెల్త్ గేమ్స్ ఆర్ట్స్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో నేతాజీ యువజన సంఘం ఆవరణలో, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవరణలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృపయ్య, ధార దేవయ్య, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు హరీష్, కార్యదర్శి సందీప్, గ్రామస్తులు నరేష్, శ్రీశైలం, గుజ్జరి యాదగిరి, ప్రసన్న, నరేష్ బాలు, చిరు, బొగ్గు అంజయ్య, రుక్మద్దీన్, ఆదినారాయణ, సాయి, తేజ, కంఠం రాములు, ధార గోపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలం కేంద్రంతో పాటు మరేపల్లి గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు నాయకులు యువకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మారేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో, అలాగే మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ నాయకులు స్వామి వెంకటేష్ ప్రశాంత్ బాలయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయులు యాదగిరి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉన్నారు.

కందనూలు : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్‌కు ఘనంగా నివాళులర్పించారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమవారం డీఈఓ కార్యాలయంలో ఏసీ రాజశేఖర్ రావు ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాల సమర్పించి అధికారులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి కార్యాలయ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి.

నవతెలంగాణ- కందనూలు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిరహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారం పై వచ్చిన 27 ఫిర్యాదులను కలెక్టర్ ఉదయ్ కుమార్ స్వీకరించారు.ఫిర్యాదును స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ధరణి సమస్యలపై వచ్చిన 100 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే దరఖాస్తుదారుని ముందరే కంప్యూటర్లో నేరుగా పరిష్కరించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు.ప్రజావాణిలో డిఆర్డిఏ పిడి నర్సింగరావు,కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కందనూలు : సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 04 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ గారు ఆదేశించారు.

'పండిత పీఈటీలకు ప్రమోషన్లు ఇవ్వాలి '



నవ తెలంగాణ కందనూలు

110 జీవో ఆధారంగా పండిత పీఈటీలకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని పిటి జేఏసీ నాయకులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి, జిల్లా విద్యాశాఖ అధికారికి పండిత పీఈటీల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి భాషా పండితులు, పీఈటీలు అన్యాయానికి గురవుతున్నారు ఎందుకనగా సరైన విధానాలు లేక ప్రమోషన్లు కోర్టు కేసుల నేపంచేత స్తంభించి పోవడం జరిగిందన్నారు. మరి కోర్టు కేసులు కోర్టులో ఉన్న కేసును విత్ డ్రా చేయించి పండిత పీఈ టీ లకు 110 జీవో అమలు చేస్తూ అన్ని పోస్టులను అప్గ్రేడ్ చేయవలసిందిగా కోరారు. వారి హామీ నెరవేరాలంటే 110 జీవో ఆధారంగా పండిత పీఈటీలకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లా పండిత పి ఈ టి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పండిత పిటి జేఏసీ నాయకులు విజయ్ కుమార్, శ్రీనివాసులు, శ్రీనివాసులు, శేఖర్ బాబు ,నిరంజన్ యాదవ్ ,శేఖర్ మరియు దాదాపుగా 200 మంది పండిత పీఈ టీ లు తదితరలు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 14న కలెక్టరేట్

పెద్దకొత్తపల్లి : ఫిబ్రవరి మూడో తేదీన కలెక్టరేట్రో 14వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర పాగా చంద్రబాబు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాసులు మాదిగ గారి, జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరపాగ చంద్రబాబు మాదిగ గారు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కలుమూరి కృష్ణ మాదిగ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, సల్వాది వెంకటయ్య మాదిగ , పెద్దకొత్తపల్లి మండలం అధ్యక్షులు మధు పుట్టపాగ మాదిగ , ఆధ్వర్యంలో దండోరా మహదరణ కరపత్రాలను విడుదల చేశారు. అదేవిధంగా ఫిబ్రవరి మూడవ తేదీన కలెక్టరేట్ ముట్టడి మరియు హైదరాబాదులోనే ఇందిరాపార్క్ వద్ద ఫిబ్రవరి 14న నిరుపేదలైన దళితులకే దళిత బంద్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దండోరా మహా ధర్నా విజయవంతం చేయాలని, మాదిగలకు ఉపకులాలకు దళితులందరికీ పిలుపు చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ యాపట్ల గ్రామ అధ్యక్షులు కల్మూరి వెంకటేష్, సాతాపూర్ గ్రామ అధ్యక్షులు చౌట గణేష్, ఆనంద్, రామస్వామి, శివయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ పెంట్ల వెల్లి

మండల కేంద్రంలో సోమవారంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులు రామ్మూర్తి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు ఘనంగా సన్మానించారు. ఆంగ్ల ఉపాధ్యాయుని కొరతతో ఉన్న పాఠశాలలో స్వచ్చందంగా కొల్లాపూర్ గాంధీ స్మారక ఉన్నత పాఠశాల నుండి వచ్చి విద్యార్థులకు బోధిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు రామ్మూర్తి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు ఆంగ్లంపై పట్టు సాధించేందుకు ఈజీ టెక్నిక్స్ బోధిస్తూ పదవ తరగతి మరియు మిగతా విద్యార్థినిలకు ఆంగ్ల భాష పై ఎలాంటి భయం లేకుండా నేర్పుతానని తెలిపారు, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాణి,ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్, షాహిన్ బేగం, రేవతి, కవిత, వెంకటేశ్వర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

తెనుగొళ్ళ జాతి ఉన్నతికై కలిసి నడవాలి.

కొల్లాపూర్ : నాగర్ కర్నూల్ జిల్లాలో తెనుగొళ్ళు జాతి ఉన్నతికై అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని తెనుగొళ్ళు జిల్లా భవన సాధన కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ పిలుపునిచ్చారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో గంగా భవాని దేవాలయంలో మత్స్య సహకార సంఘం తాలూకా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన తెనుగొళ్ళు జిల్లా భవన సాధన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ మాట్లాడుతూ తెనుగొళ్ళు జాతి సంఘటితం కావాల్సిన అవసరం ఉందని అన్నారు.మన ఆత్మ గౌరవం కార్య క్రమాలు చేపట్టేందుకు, జిల్లా కేంద్రంలో భవన నిర్మాణం చేపట్టడానికి అందరూ కలిసి రావాలని కోరారు.గ్రామ గ్రామాన జాతిని చైతన్య పరుస్తూ సమాజంలో అగ్రస్థానంలో నిలిపేలా ప్రతి తెనుగు బిడ్డ కృషి చేయాలని అన్నారు.తెనుగు జాతి పిల్లలకు విద్యా ఉద్యోగా పరంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో భవన సాధన జిల్లా కమిటీ ని వేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశ అనంతరం ఎల్ఐసి ఏజెంట్ సందు యాదగిరి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా తెనుగొళ్ళు భవన సాధన కమిటీ సభ్యులు సందు యాదగిరి, గూళ్ళ హరికృష్ణ,యానమోని తిరుపతయ్య, గొడుగు సహదేవుడు, కొల్లాపూర్ సింగిల్ విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



ఓటీఎస్ గడువు ఐదు రోజులే మిగిలింది

నవ తెలంగాణ- నర్వ

ఓటిఎస్‌కు చివరి గడువు ఐదు రోజులు మాత్రమే మిగిలిందని పిఎసిఎస్ సంఘము ద్వారా రుణాలు పొందిన ఆయా గ్రామాల రైతులు ఓటిఎస్ ను సద్వినియోగం పరుచుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్ లు సూచించారు.సోమవారం మండలంలోని పెదకాడుమూరు తో పాటు పలు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. రుణాలను సకాలంలో చెల్లించే విధంగా ప్రోత్సహించారని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలలో తీసుకున్న రుణాలను చెల్లించిన రైతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిన్నయ్య,డీలర్ వెంకటన్న,పెద్ద కడమూరు రైతులు శ్రీనివాస్ రెడ్డి,రాయికోడ్ రైతులు ఆనంద్ ,అంజప్ప, హన్మంత్, మల్లు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

నడిగడ్డ హక్కుల పోరాట సమితికి యువత మద్దతు

నవ తెలంగాణ -గట్టు

మండలం పరిధిలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన యువత నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో గొంగళ్ళ రంజిత్ కుమార్ సమక్షంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితికి మద్దతు ఉంటామని యువకులు తెలిపారు.ఈ సందర్భంగా మద్దతు తెలిపిన వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితికి మద్దతుగా గద్వాల గడ్డమీద బహుజన జెండా ఎగరయ్యడమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోని చిన్న నరసింహులు, స్వామి,రాందాస్ నర్సింహులు,మల్లికార్జున్, కొర్లల చిన్న నరసింహులు, పాల్గొన్నారు.

భూ కబ్జాలు చేయకుంటే బహిరంగ చర్చకు రావాలి..

- ప్రశ్నిస్తే దాడులు చేయడం చేతగానితనం.
- న్యాయపరంగా చర్యలు తీసుకోవాలి.
- మాజీ జాతీయ బీసీ కమీషన్ మెంబర్ తల్లోజు ఆచారి.



నవతెలంగాణ - ఊరుకొండ

బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు భూకబ్జాలు చేయడమే పనిగా పెట్టుకుని.. ప్రశ్నించే వారిపై దాడులు చేయడం చేతకాని తనానికి నిదర్శనం అని.. భూకబ్జాలు చేయకుంటే స్థానిక ఎమ్మెల్యే బినామీ అయిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, దాడికి పాల్పడిన టిఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రావాలని మాజీ జాతీయ బీసీ కమీషన్ మెంబర్ తల్లోజు ఆచారి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావులు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రములో మూడు రోజుల క్రితం ప్రభుత్వ భూములు అధికార పార్టీ నాయకులు వెంచర్ల పేరుతో బీటీ రోడ్లు, దేవాలయ భూములు భూ కబ్జాలు చేస్తున్నారని నర్సంపల్లి గ్రామ సర్పంచ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ అధికారులకు పిర్యాదు చేయగా.. మా పైనే పిర్యాదు చేస్తారా అంటూ, అధికార బీఆర్ఎస్ పార్టీ గూండాలు పోలీస్ అధికారుల ముందే దాడి చేయగా ఇచ్చిన ఫిర్యాదు పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సభ్య సమాజం తల దించుకునే ఉందని మండిపడ్డారు. దాడి చేసిన దుండగులపై ప్రభుత్వ అధికారుల దృష్టికి, పోలీస్ శాఖ దృష్టికి తీసుకెళ్లిన, పట్టించుకోవడం లేదని, నామ మాత్రంగా కేసులు నమోదు చేసి, నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని ఆయన విమర్శించారు. పోలీసు అధికారుల నిర్లక్ష్యంపై ఊరుకొండ పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. రెండు రోజుల్లో దాడికి పాల్పడిన టిఆర్ఎస్ నాయకుల పై చర్య తీసుకోకపోతే.. దాడికి పది దాడి తప్పదని మాజీ జాతీయ బీసీ కమీషన్ మెంబర్ తల్లోజు ఆచారి హెచ్చరించారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై, స్థానిక నాయకుల పై లేదా అని హెచ్చరిస్తూ.. అధికారం చేతిలో ఉందని ఇష్టం వచ్చినట్టు భూకబ్జాలు చేస్తున్న బీఆర్ఎస్ గుండాలు దాడి చేయాలనుకుంటే, పోలీసులను పక్కకు పెట్టి, దమ్మొంటే కొట్లడుకుందాంరా అంటు హెచ్చరించారు. ఏది ఏమైనా న్యాయపరంగా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బాల త్రిపుర సుందరి, కృష్ణ గౌడ్, ఓర్సు ఆంజనేయులు, రాజేందర్ గౌడ్, పరశురాములు, వెంకటేష్, వివిధ మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



నవతెలంగాణ- గట్టు

ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు నందు విద్యార్థిని విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కళాశాల నుంచి మానవహారం గా వెళ్లి గట్టు లో సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గరకు నినాదాలతో ర్యాలీ గా వెళ్లి సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర జాతీయ గీతం ఆలపించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ పి శశిధర్ రెడ్డ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పూలు చల్లుతూ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి జయంతి నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమం నందు కళాశాల అధ్యాపక బృందం అధ్యాప కేతర సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఊట్కూర్: భావి భారత స్ఫూర్తి ప్రదాత నేతాజీ అని నిల్ గుర్తి గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటాలు తదితర అంశాలపై మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం


నవతెలంగాణ- గండీడ్

మండల పరిధిలోని చిన్నవార్వాల్ గ్రామానికి చెందిన కోస్గి.లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు.విషయాన్ని తెలుసుకున్న కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబానికి తక్షణసాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భాస్కర్ రెడ్డి, చిన్న నరసయ్య, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండ

కొత్తకోట : అనారోగ్యానికి గురైన కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన ప్రకాష్ కు చికిత్స నిమిత్తం లక్ష యాభై వేల రూపాయల ఎల్వోసిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం ఎల్వోసి ఇచ్చామని తెలిపారు. పేదరికంలో ఉన్నవారు వైద్యం చేసుకోవడానికి, ఆపరేషన్ కోసం ఆస్తులు అమ్ముకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని వాటిని అధికమించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు సీఎం రిలీఫ్ ఫండ్ అంటే కేవలం మంత్రులు, ఎమ్మెల్యేల కుటుంబాలకు మాత్రమే ఉపయోగంలో ఉండేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని అన్నారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని జి జె సి మినీ స్టేడియం గ్రౌండ్లో పేట ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖ మంత్రి కే తారకరామారావు నేడు పేట జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 11 గంటల నుండి కేటీఆర్ అప్పక్పల్లి నుండి కోయిలకొండ వరకు రూ .56 కోట్ల వ్యయంతో రెండు వరసల రోడ్డు రు.1.20 కోట్ల అంచనా వ్యయంతో సేవలల్ భవనం రజకులకు సకల సౌకర్యాలతో ధోబి గాట్ ధన్వాడ తాసిల్దార్ కాంప్లెక్స్ పేట రూరల్ పోలీస్ స్టేషన్ ధన్వాడ పోలీస్ స్టేషన్ మొత్తం తొమ్మిది శిలాఫలకాలకు శంకుస్థాపనలు చేయనన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా నిర్మించిన నాన్ వెజ్ సమీకృత మార్కెట్ ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు సఖి కేంద్రం నూతన భవనం ఆధునికరించిన కొండారెడ్డిపల్లి చెరువు వార్డ్ నెంబర్ 8 లో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ పార్కు ప్రారంభోత్సవం చేసునున్నట్లు తెలిపారు. మంత్రితోపాటు రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ, రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమం గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మినీ స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ ర్సన్ కే వనజ ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్,బిఆర్ఎస్ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

నర్వ : నేడు నారాయణపేట జిల్లా కేంద్రము లో నిర్వహించే కేటీఆర్ భహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంబి .ంచడానికి కల్వకుంట్ల తారక రామారావు హాజరు కానున్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదే శానుసారం ఎంపీపీ, జడ్పిటిసి,ఎంపీటీసీలు, చైర్మన్ ,వైస్ చైర్మన్,డైరెక్టర్లు గ్రామ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రతి ఒక్కరూ హాజరు కాగలరన్నారు.

ఊట్కూర్: నేడు నారాయణ పేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా . తెలంగాణ రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామా రావు వస్తున్నట్టు బిఆర్ఎస్ మండలాధ్యక్షులు లక్ష్మారెడ్డి కార్యదర్శి శివనామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామా రావు వస్తున్నట్టు జడ్పిటిసి,సింగిల్ విండో చైర్మన్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు,సింగిల్ విండో డైరెక్టర్లు,సర్పంచులు,ఎంపిటిసిలు బి ఆర్ ఎస్,నాయకులు కార్యకర్తలు,అందరూ తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు

30 మంది సీఐటీయూలో చేరిక



నవ తెలంగాణ- మక్తల్.

ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు భుట్టో,మక్తల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు కర్రెం కృష్ణ తోపాటు 30 మంది కార్మికులు సీఐటీయూలో చేరారు. ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు భుట్టో,మక్తల్ మున్సిపల్ యూనియన్ మాజీ అధ్యక్షులు కర్రెం కృష్ణ తోపాటు ఆ సంఘం చెందిన నాయకులు,మిషన్ భగీరథ కార్మికులు, మున్సిపల్, గ్రామపంచాయితీ, కార్మికులు సోమవరం రోజు మక్తల్ నియోజక వర్గం కేంద్రంలో 30 మంది సిఐటియులో చేరారు. మక్తల్ అతిథి గృహంలో జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి వారికి సిఐటియు కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ పక్షాన నిరం తరంగా సమరశీలంగా పోరాడుతున్న సిఐటియులో నియోజకవర్గ కార్మికులు మిషన్ భగీరథ గ్రామపంచాయతీ కార్మికులు రావడం ఎంతో సంతోషదాయకామని హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యజమానులకు ప్రభుత్వముకు అనుకూలంగా మార్చేస్తున్న ప్రస్తుత తరుణంలో కార్మిక వర్గం ఏకమై తమ హక్కుల కోసం, కార్మిక చట్టాల రక్షణ కోసం పోరాటం నిర్వహించాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు,. మిషన్ భగీరథ సంఘం జిల్లా నాయకులు బుట్టో,మక్తల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు కర్రెము కృష్ణ మాట్లాడుతూ ఐఎఫ్టియు నాయకుల ఒంటెద్దు పోకడ, ఏకపక్ష నిర్ణయాలతో విసిగిపోయి సిఐటియు సమరశీల పోరాటాలకు ఆకర్షించి ,దేశంలో అతిపెద్ద సంఘమైన సిఐటియు లోకి వచ్చారని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనం అమలు కోసం సిఐటియు చేస్తున్న పోరాటం ఎంతగానో మమ్ములను ఆకర్షించినదని తెలిపారు. అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. చేసే పనిలో తేడా లేదు కానీ ఇచ్చే వేతనంలో తేడా ఎందుకని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికిని ప్రభుత్ ప్రభుత్వాలు అమలు చేయకపోవడం కార్మిక వర్గం ఏకమై సుప్రీంకోర్టు తీర్పు అమలు చేసుకోవాలని తెలిపారు. సిఐటియు జిల్లా కన్వీనర్ బాల్ రామ్ జిల్లా కో కన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు మాట్లాడారు ఎల్ఐసి బ్యాంకింగ్ పోస్టల్ రైల్వే బొగ్గు తదితర దేశ సంపదనంతా కొద్దిమంది బడా బాబులకు అప్పజెప్తున్న ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు జోషి, గోవింద్ రాజ్ విఓఎ ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామిరెడ్డి,మిషన్ భగీరథ సంఘం నాయకులు టి రమేష్ ,బుడ్డ మోల్ల రాము రమేష్ రావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, జిందప్ప ,అన్నప్ప వెంకటేష్ మున్సిపల్ యూనియన్ నాయకులు బాలు గిరి బాలస్వామి మూర్తి ,, అనిల్, బాలరాజు చేరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మక్తల్ ఎరియా నాయకులు వాకిటి వెంకటయ్య, మేస్త్రీల సంఘం మాగనూరు మండలం నాయకులు బి.నర్సింహ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలు,,నాయకులు నరేష్, రాఘవేందర్,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కె నర్సింహ మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాసులు రాము, శ్యామ్ కుమార్,మారెప్ప, మహేష్ షబీర్ సిఐటియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : విద్యార్థులకు గాయాలు



అలంపూర్ : ఆటో బోల్తా పడి విద్యార్థులకు గాయాలైన సంఘటన సోమవారం అలంపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. అలంపూర్ పట్టణంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న ర్యాలంపాడు గ్రామానికి చెందిన విద్యార్థులు గ్రామం నుండి పాఠశాలకు వస్తుండగా ఆటో బోల్తా పడడంతో పెను ప్రమాదం తప్పి స్వల్ప గాయాలయ్యాయి. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రథమ చికిత్స నిర్వహించారు.

ఆర్టీసీ బస్సు సమయానికి లేనందు వల్లే ప్రమాదం



ర్యాలంపాడు గ్రామం నుండి విద్యార్థులకు పాఠశాల సమయానికి బస్సు సౌకర్యం లేనందువల్ల విద్యార్థులు ప్రమాదానికి గురయ్యారని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ విమర్శించారు. వారు గాయలైన విద్యార్థులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాలంపాడు గ్రామానికి వచ్చే బస్సు పాఠశాల సమయానికి రాకపోవడం వల్ల విద్యార్థులు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేస్తున్నారని అన్నారు. తక్షణం ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి పాఠశాల సమయానికి బస్సును నడపాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్లో విద్యార్థుల కుటుంబ సభ్యులతో, ఆర్టీసీ డిఎంతో మాట్లాడుతూ ర్యాలంపాడు గ్రామానికి పాఠశాల సమయానికి బస్సు వచ్చే విధంగా చూడాలని కోరారు. విద్యార్థులను ప్రమర్శించిన వారిలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు యామని సుంకన్న, ఉండవెల్లి మండల అధ్యక్షులు ప్రభుదాస్, ముప్పారపు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ- బిజినేపల్లి.

పాలెం వెంకన్న బ్రహ్మోత్సవాలకు కనువిందుగా చేస్తున్నారు. అలివేలు మంగమ్మ వేడుకలు బిజినేపల్లి మండలం పాలెంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. ఈనెల 23 తేదీ నుండి 30 వరకు బ్రహ్మోత్సవాలు ఉంటాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా ఈ ఉత్సవాలకు తరలివస్తారు

స్వామివారి సేవలో ప్రముఖులు..

పాలెం గ్రామంలో 13 ఎకరాల విస్తీర్ణంలో ఆలయాన్ని నిర్మించారు. 1962మే నెలలో తిరుపతి నుంచి విగ్రహాన్ని తెచ్చి ప్రతిష్టించారు. 1964లో అప్పటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అలివేలు మంగమ్మ వారి విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో నిర్మించిన కళ్యాణ మండపాని అప్పటి ముఖ్యమంత్రి . అంజయ్య ప్రారంభించారు. పాలెం వెంకన్న ఆలయాన్ని ఇందిరాగాంధీ శంకర్ దయాల్ శర్మ కుమిద్దీన్ జోషి పీవీ నరసింహారావు వంటి ప్రముఖులు దర్శించుకున్నారు.

ఉత్సవాలు ఇలా...

పాలెం వెంకన్న బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న పూజలు ఉత్సవాల గురించి ఆలయ కమిటీ చైర్మన్ జున్ను శేఖర్ రెడ్డి వివరించారు. ఈనెల 23వ తేదీ మొదటి రోజు అభిషేకం కోయిల్ అల్వార్ తిరుమల అంకురార్పణ హంస వాహన సేవలు 24 వ తేదీన ద్వాజ రోహనమ్ హనుమ ద్వ హన సేవా



25న ప్రబంధ పారాయణం లక్ష పుష్పర్చిన మండల స్థాయి శ్రీ వెంకటేశ్వర స్వామి సుప్రభాత పోటీలు గరుడ వాహన సేవలు ఎదుర్కోలు నివేదన 26న ప్రబంధ పారాయణ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం గజవహన సేవ 27న జిల్లాస్థాయి భజన పోటీలు పల్లకి సేవ 28న నిత్యారాధన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు రథోత్సవం (తెరు)29న నిత్యారాధన భక్తి గీతాలు పోటీలు ఉద్దాల ఉత్సవాలు 30న చక్రస్నానం శేషవహన సేవ పవళింపు సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

తాజా కూరగాయాలతో భోజనం అందించాలి

- వంట నిర్వాహకులకు ఆదేశం.
- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి.
- ఎంఈఓ లక్ష్మీనారాయణ.



నవ తెలంగాణ- నర్వ

ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పరిచిన నేను ప్రకారం రాజా కూరగాయలతో వండిన భోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం నర్వ మండల కేంద్రంలోని పాఠశాలలో విద్యార్థులకు వండినటువంటి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు ఇప్పటికప్పుడు రాజా కూరగాయలతో వండిన భోజనాన్ని అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను తరగతుల వారీగా శీలించారు. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా బోధించి విద్యార్థుల స్థాయిని మరింత మెరుగుపరచాలని సూచించారు.ప్రతి విద్యార్థికి విలువతో కూడిన విద్యను అందించాలన్నారు. అనంతరం మన ఊరు ,మన బడి కార్యక్రమం కింద కొనసాగుతున్న బిల్డింగ్ నిర్మాణ పనులు, మౌలిక సదుపాయాల కల్పన పనులను పరిశీలించి వాటి వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ ను అడిగి తెలుసుకున్నారు.పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చూడాలన్నారు.

సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని ఈశ్వర్ దేవాలయం పక్కన రోడ్డు సరిగా లేకపోవడంతో మురికి నీళ్ల రోడ్డుపై నిలబడి ప్రయాణికులకు బాటసారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారిన విషయాన్ని సోమవారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి స్థానిక ఎంపీటీసీ రవి ప్రసాద్ రెడ్డి బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎస్ ఎం షకీల్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్య గురించి వివరించారు వెంటనే ఎమ్మెల్యే స్పందించి సిసి రోడ్డు వేయించాలని స్థానిక ఎంపిటిసి రవి ప్రసాద్ రెడ్డి కి సూచించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు అల్తాఫ్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టైరు పేలి బైక్ ను ఢీ కొట్టిన కారు

నవ తెలంగాణ- కృష్ణ



వేగంగా వస్తున్న కారు ముందు టైరు పేలడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టడంతో బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ ప్రమాదం మండల పరిధిలోని హిందూపూర్ టైరోడ్ మధ్య జాతీయ రహదారి 150 పై సోమవారం ఉదయం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్ర శక్తి నగర్ కు చెందిన గంగాధర్ యాదగిరి నుండి సొంత ఊరికి వస్తున్న సమయంలో హిందూపూర్ మధ్యలో కారు ముందు టైరు ఒకేసారిగా పేలడంతో కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మునగల్ గ్రామానికి చెందిన సిద్ధప్ప, సోమప్ప బైకుకు బలంగా ఢీ కొట్టడంతో వారికి కాళ్లకు, చేతులకు తీవ్రంగా గాయాలయవాని, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను రాయచూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని కృష్ణ ఎస్సై విజయ భాస్కర్ పేర్కొన్నారు. ఈ ఘటన పై తన భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.